విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, నవంబర్ 2022

వైభవంగా కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: మల్లాపురం గ్రామంలో విష్ణమలై నరసింహస్వామి ఆలయంలో మంగళవారం కార్తీకదీపం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం గావించారు. అనంతరం సాయంకాలం కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపోత్సవంలో భాగంగా లక్షద్వీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జ్వాలాతరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బిఎస్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు ధర్మన్న, కార్యదర్శి గురు రాఘవేంద్ర, కోశాధికారులు సత్యనారాయణ, అకౌంటెంట్ వెంకటేశులు సభ్యులు గుర్నాథరెడ్డి, రామిరెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవణాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక ట్రాక్టర్లు వందలు పదుల సంఖ్యలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని, అక్రమ రవాణాను అధికట్టడంలో అక్రమ రవణాను అరికట్టడంలో సబ్ అధికారులు సివిల్ పోలీసులు పూర్తిగా విఫలం అవుతున్నాదని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. మంగళవారం మైలాపురం గ్రామంలో పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ కాపు నెల నెల కోటి 80 లక్షలు ఆదాయం ఇసుక అక్రమ రవాణా నుండి ఆయన కుటుంబానికి చేరుతుందని, ఇసుక ఇసుకసురుడిలా అవతారమిత్తి ఇసుక అక్రమ రాజ్యాంగ పాలిస్తున్నాడని వ్యాఖ్యానించారు. కాపు రామచంద్రారెడ్డి గెలిచిన తొలి నెల నుంచి వేదావతి హగరి నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని విమర్శించారు. ఇసుక అక్రమంగా రవాణా చేయడం వల్ల సహజ వనరులు దెబ్బతింటున్నాయని, సుమారు 800 దాకా బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని, కాపు నాయకత్వంలో పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అధికట్టకపోతే పెద్ద ఎత్తున వేదవతిని రక్షించాలి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సబ్ అధికారులు అడపదడపై

ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పితే పోలీసులు గంటలోపు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనుల కోసమని హెచ్ఎం లతో సంతకాలు పెట్టుకుని వాటిని చూపించడం ఎంతవరకు సమంజసమన్నారు. వాదంలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా అరికట్టకపోతే పెద్ద ఎత్తున వేదవతిని రక్షించండి కార్యక్రమం ద్వారా ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, కొత్తపల్లి మల్లికార్జున, దర్గా హొన్నూర్ కేశప్ప, నాగరాజు స్వామి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, కొత్తపల్లి మహేంద్ర, ఎర్రగుంట్ల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

తూతు మంత్రంగా సర్వసభ్య సమావేశం

హాజరు కాని సర్పంచులు, ఎంపీటీసీ,

విశాలాంధ్ర -ఎన్‌పి కుంట: తూతూ మంత్రంగా సర్వసర సమావేశం ఎంపీపీ రాము అధ్యక్షతన నిర్వహించారు వివరాల్లోకి వెళితే సమస్యలు తెలపాల్సిన సర్పంచులు కానీ ఎంపీటీసీలు కానీ సర్వసభ సమావేశానికి హాజరు కాలేదు అధికారుల కు గ్రామాలలో జరిగే సమస్యలను తెలపవలసిన ముఖ్య సమావేశానికి సర్పంచులు ఎవరూ రాకపోవడంతో తూతూ మంత్రముగా సాగింది అధికారులు వారి వారి సంక్షేమ పథకాలను వివరిస్తూ పోయారు ప్రశ్నించే గొంతు లేకపోవడం తో అది జరుగుతున్నాయా లేదా అనే విషయం తెలియక పాయ 9 మంది ఎంపిటిసి లకు గాను ముగ్గురు ఎంపీటీసీలు ఒక కోఆప్షన్ సభ్యుడు హాజరయ్యారు సర్పంచులు ఎవరు హాజరు కాకపోయినప్పటికీ సమావేశం నిర్వహించారు .విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం విడాలని ఎంపీడీవో ఆదినారాయణ సర్వసభ సమావేశంలో విద్యుత్ అధికారి ఎల్లయ్య కి తెలిపారు. రోడ్ల భవనాల అధికారి హాజరు కాకపోవడం తో పై అధికారులు తెలపడం జరుగుతుంది అని ఎంపీడీవో తెలిపారు ఈ సమావేశానికి అధికారులు హాజరయ్యారు

యువకునికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న యువకునికి తెలుగుదేశం పార్టీ వాల్మీకి సాధికారిక సమితి జిల్లా కన్వీనర్ రామాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్లపల్లి రాజు ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు కొత్త చెరువులో వారి స్వగృహంలో బాధితుడు రమేష్ బాబు మంచానికి పరిమితం కావడంతో ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకుని తమ వంతుగా 5000 రూపాయలని ఆర్థిక సహాయం అందజేశారు ధైర్యంగా ఉండాలని అన్ని విధాల ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్ర కడపగానిపల్లి శివ మాల మనోహర్ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించండి

విశాలాంధ్ర-కూడేరు: మండలంలో. వివిధ పంచాయతీ గ్రామాల్లో పనిచేయుచున్న. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని సిపిఐ

తాలూకా కార్యదర్శి జై మల్లికార్జున డిమాండ్ చేశారు మంగళవారం. ఆయన పారిశుద్ధ కార్మికులతో కలిసి విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు దాదాపు పది నెలలుగా జీతాలు అందడం లేదన్నారు దీంతో వారి జీవనాధారం దుర్భర పరిస్థితి గా మారిందన్నారు వెంటనే వారికి జీతాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు పారిశుద్ధ్య కార్మికులు వన్నూరప్ప రామాంజనేయులు కిష్టప్ప పెన్నోబులెన్స్ కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-యాడికి :మండలకేంద్రంలోని కమలపాడు రోడ్డులోగల వెంగమానాయుడు కాలనీకి చెందిన భూమిలో రేకులషెడ్లు వేసుకొన్న నిరుపేదలకు న్యాయం చేయాలని మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ ఆధ్వ ర్యంలో సిపిఐ నాయకులు కాలనీ వాసులతో కలసి తహసీల్దార్ అలెగ్జాండర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ మాటాడుతూ సర్వే నెంబర్ 451 వెంగమానాయుడు కాలనీ కి చెందిన మిగులు భూమిలో రేకులసేడ్లు వేసుకొని జీవనం సాగిస్తు న్నారు .ఈనెల 21వ తేదీన ఆర్ డి ఓ ఆఫీస్ నుండి డి ఐ తో తమకు కొలతలు కోలిపించారు. కొలిచిన కొలతలు మాకు ఇబ్బందికరంగా ఉందని ఆ కొలతలు ఇష్టం లేదన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి నబిరసూల్, రైతుసంఘం నాయకులు శ్రీరాములు, సిపిఐ నాయకులు రవితేజ, రాజేష్, మధు, నాగభూషణం, మల్లికార్జున, అలీ తదితరులు పాల్గొన్నారు.

తెగిన విద్యుత్ తీగలు...తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హొనూరు

గ్రామంలో 11 కేవి విద్యుత్ తెగి ఐదు మంది మృతి చెందిన విషయం తెలిసింది. ఆ ఘటన మరువకముందే మంగళవారం అదే స్థలంలోనే మూడో ప పోలుకు ఉన్న వైరు కట్టయ్యి కిందకు పడింది. అయితే విద్యుత్ సరఫరా వైరు కింద పడి ఉండడం వలన సప్లై లేకపోవడంతో ఎలాంటి ప్రమాదము జరగలేదు. మంగళవారం సాయంత్రం వేళలో వ్యవసాయ మోటార్లకు రైతుల అటువైపు చూసి గమనించి గమనించారు. అక్కడ అధికారులకు సమాచారం అందించారు. కరెంటు సప్లై లేకపోవడంతో కరెంటు సప్లై లేకపోవడం సప్లై ఉన్న వైరు సప్లై వైరు సప్లై ఉన్న వైరు ఆ కరెంట్ కరెంట్ ఫోన్ పైనే ఉండడం వల్ల ఈ ప్రమాదం తప్పిందని గ్రామస్తులు అన్నారు. అయితే నాచరికం వైర్లు బిగించడం వల్ల ఈ ప్రమాదం జరుగుతున్నాయని, తక్షణమే అధికారులు అధికారులు వెంటనే దర్గా హొన్నూరు ఫీడల్ మొత్తం కొత్తవిముగా మార్చాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

క్రీడలు విజయ చిహ్నాలు

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: క్రీడలు విజయ చిహ్నాలు అని ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ ఓటిపిఆర్ఐ కళాశాలలో అంతర్గత క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి, రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ శాంతి కపోతలను ఎగురవేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి క్రీడాకారులు యొక్క గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సంచాలకులు ఆచార్య బి. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు జయపజయాలను సాదరంగా ఆహ్వానించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. గోపీనాథ్ , డాక్టర్ స్వరూప రాణి , అసిస్టెంట్ రిజిస్ట్రార్ లింగప్ప , సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించండి

విశాలాంధ్ర- రాప్తాడు: పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పోషకాహారంతో కూడినది వడ్డించాలని వైసీపీ యూత్ కన్వీనర్ సత్తిరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించారు. పాఠశాల అవరణంలో కంప చెట్లు విరివిరిగా పెరగడం వల్ల ఇబ్బంది కరంగా ఉండడంతో జేసీబీతో తొలగింపజేశారు. అదే విధంగా పాఠశాలలో పిల్లలు చేసిన సైన్స్ ఫైర్ సందర్శించి విద్యార్థులు చేసిన పలు నమూనాల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారంటే ఏజెన్సీ నిర్వాహకులు అన్నం సరిగా వండలేదనే కదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజాదేవి ఉన్నారు.

పంట నష్టపరిహారం కోరుతూ నేడు తహశీల్దార్‌లకు వినతిపత్రం ఇవ్వండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అధికవర్షాలుతో పంటలునష్టపోయిన జిల్లా రైతులను అధుకోవాలనికోరుతూ అన్నిమండల తహశీల్దార్ కార్యాలయాలలో ఏపిరైతుసంఘముఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇవ్వాలని అనంతపురము జిల్లా సమితి రైతు సంఘం నాయకులు సి. మల్లికార్జున ' చిన్నప్పయాదవ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అధికవర్షాలతో వేరుశనగ, పత్తి,అముదము, జోన్న,మొక్కజోన్న,తదితర పంటలతోపాటు ఉద్యానపంటలు,అతివృష్టితో పంటలు దెబ్బ తిని పెట్టిన పెట్టుబడి కూడ రాక ప్రయివేట్ వ్యక్తులు దగ్గర అప్పులు తీసుకొని సాగు చేసి తీవ్ర గానష్టాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. పాలకులు ఏమాత్రము రైతులకు నష్ట ఫలాలు అంధించడంలోపూర్తిగా విఫలమయ్యారు, అందుకే నష్టపోయిన పంటలకు,ఎకరాకు 25000వేల రూ"పంటనష్టపరిహరము అంధించాలని, పండ్లతోటలకు ,కాయగూరల పంటలకు ఏకరాకు 50,000వేలరూ" నష్టపరిహరము, అందించాలని, స్పింక్లర్లు,డ్రిప్ పరికరములు,రైతులకు 90శాతము సబ్సీడీతో ఇవ్వాలి,పరికరాలపై విదించే జిఎస్టీ మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలని, వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జిల్లా లోని అన్ని మండల కేంద్రాలలో ఏపి రైతుసంఘము అద్వర్యంలోజరిగే నిరసన కార్యక్రమములో రైతులు అందరు పాల్గోని అధికారపక్షము త్తిడి తీసుకోచ్చి మన రైతాంగానికి రావల్సిన సంక్షేమ ఫలాలను అంధుకుందామని ఏపిరైతుసంఘము తరపున పిలుపునివ్వడమైనది.

హంద్రీనీవా నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: శ్రీశైలం డ్యామ్ లో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ హంద్రీ- నీవా కాలువ ద్వారా రైతులకు నీటిని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళవారం ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ నెలలోనే హంద్రీ-నీవా కాలువకు నీటిని నిలుపుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని దీనివల్ల లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి మిరప తదితర పంటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు గతంలో ఫిబ్రవరి చివరి వరకు కూడా హంద్రీనీవాకు నీరు విడుదల అయ్యేదని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నీటి విడుదలలో వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు రైతు భరోసా రైతులను ఆదుకోవడం లేదని పేర్కొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విడపనకల్లు: గ్రామపంచాయతీలకు విద్యుత్ బకాయిలు పెద్ద తలనొప్పిగా

మారాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటినుంచి పంచాయతీల నిధులను ఆ బిల్లులకు చెల్లింపులు చేస్తున్నా ఇంకా మండల వ్యాప్తంగా విద్యుత్ బకాయిలు. 22 లక్షల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయి. మంగళవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ బకాయిలు చెల్లింపు చేయాలేదని విద్యుత్ శాఖ అధికారులు సరఫరా నిలిపివేశారు. కార్యాలయం సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ చార్జీల ఎప్పటికి తీరుతాయో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. జమచేసేవి సక్రమంగా విద్యుత్ శాఖకు చేరుతున్నాయా అనేది కూడా అనుమానమే. అసలు గ్రామాల్లో రోజువారీ ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు నెలవారీ ఎంత బిల్లు వస్తుంది ఇప్పటివరకు ఎంత చెల్లించారు ఇంకా ఎంత చెల్లించాల్సి ఉంది అనే అంశాలు ఎవరికీ తెలియడం లేదు

కర పత్రాల విడుదల

విశాలాంధ్ర-రాయదుర్గం: రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్

విద్యార్థి సంఘాలు కర పత్రాలు విడుదల చేశారు ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అంజి ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కుమార్ నాయక్ కొట్రేష ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ యాక్ట్ బెంగా చట్టాన్ని వెంటనే అమలు చేయాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కనేకల్ మండల కార్యదర్శి శాంత్ రాజ్ ఎ ఐ వై ఫ్ అనిల్ కుమార్ వెంకీ తరుణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ సతీమణికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విడపనకల్లు అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి. సతీమణి వై. ఉమాదేవమ్మ జన్మదిన సందర్భంగా మంగళవారం పాల్తూరు గ్రామ

వైకాపా నాయకులు మాలింగ ఓబు లేసు సుంకన్న. రామకృష్ణ వన్నూరు స్వామి శ్రీనివాసులు మారయ్య షభీర్ కొనకొండ్లలోని ఎమ్మెల్సీ నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ద్విచక్ర వాహనం చోరీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాత మసీదు వీధిలో ఉన్న వాచ్ మెకానిక్ రియాజ్ కు చెందిన ద్విచక్ర వాహనం, ఏపీ 02 ఏ ఎక్స్ 4764. చోరీకి గురైంది. బాధితుడు అందించిన వివరాల మేరకు ఎప్పటిలాగే తన ఫ్యాషన్ ప్రో బైక్ రాత్రి ఇంటికి ఎదుట పార్కింగ్ చేశామన్నారు. అయితే ఉదయం లేచి చూసేసరికి వాహనం దొంగలించబడి ఉన్నదని వాపోయాడు. ఈ మేరకు ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హేమంత్ కుమార్ తెలిపారు.

మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-రాయదుర్గం: నియోజకవర్గంలోని కణేకల్ మండలం

ఉడేగోళం గ్రామానికి చెందిన ఖాజా కుమారుడు సర్మస్ వలి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు. మృతదేహాన్ని సొంత ఊరికి తీసుకురావడానికి డబ్బులు లేకపోవడంతో అదే సమయంలో బ్రహ్మసముద్రం గ్రామంలోని వివాహ కార్యక్రమానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తున్న సమయంలో ఉడేగోళం గ్రామ ప్రజలు యోగక్షేమాల గురించి తెలుసుకుంటుండగా తన వాహనాన్ని అక్కడ నిలపగా బోరున విలపించారు. తక్షణం స్పందించి తనే స్వయంగా తిరుపతిలోని తన అనుచరుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటు చేసి తిరుపతిలో ఉన్న పార్థివ దేహాన్ని అంబులెన్స్ ద్వారా మంగళవారం నాడు స్వగ్రామానికి చేర్చారు.

రైతులకు పరిహారం పంపిణీలో వివక్ష చూపుతున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-రాప్తాడు: మూడున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తున్నా రైతులపై శీతకన్ను చూపుతూ వివక్ష చూపుతోందని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. రైతు కోసం తెలుగుదేశం పాదయాత్ర అనే నినాదంతో మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు మండలంలోని గాండ్లపర్తి నుంచి జి.కొత్తపల్లి, బుక్కచెర్ల, అయ్యవారిపల్లి

మీదుగా రాప్తాడుకు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి వర్షాలు వస్తుండడంతో రైతులు సాగులు చేసిన అరటి, దానిమ్మ, చీనీ, బొప్పాయి తదితర పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు కూడా కనీసం పరిశీలించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్సుతోపాటు డ్రిప్పులు, స్ప్రింక్లర్లు 90శాతం సబ్సిడీతో ఇచ్చారన్నారు. సీఎం జగన్ బాధితులు చేపట్టినట్టు నుంచి రైతుకు ఏ ఎక్కువశాన అండగా నిలబడింది లేదన్నారు. రైతులపై కనికరం లేని, కష్టం తెలియని వైయస్ జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రౌడీ, రౌడీషీటర్ అని వ్యాఖ్యానించారు. పంట నష్ట పరిహారం ఇవ్వడంలో కూడా వివక్ష చూపారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఒత్తిడితోనే జాకీ ఫ్యాక్టరీ రాప్తాడు నుంచి తరలిపోయి తెలంగాణలో పెడుతున్నారన్నారు. దీంతో 6000 మంది ఉపాధి కోల్పోయారన్నారు. తోపుదుర్తి పాలనలో వైసీపీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రకాష్ రెడ్డి అభివృద్ధిని మరిచి దందాలతోనే మునిగితేలుతున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని తాను ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో 52 రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: బీసీలను ఎస్ టి జాబితాలోకి చేర్చే జీవో నెంబర్ 52 రద్దు చేయాలని గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్.కేశవ నాయక్,జిల్లా అధ్యక్షులు చేతన్ చౌహాన్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి జిల్లాకు వచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం. ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చే 75 సంవత్సరాల పూర్తి అయిన ఇప్పటివరకు గిరిజన తెగలలో అభివృద్ధి జరగలేదన్నారు. గిరిజన మోర్చా కమిటీ సభ్యులు శివ శరన్ నాయక్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో తరచు విద్యుత్తు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న విద్యుత్ శాఖ అధికారులు మాత్రం తమ మొద్దు నిద్ర వీడడం లేదు ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామం దళిత వాడలో మిద్దెలపైనే విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులు

ఉన్నాయి వాటిని తొలగించాలని లేదా ఎత్తు పెంచాలని సంబంధిత కాలనీవాసులు అనేక మార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆ కాలనీ ప్రజలు వాపోతున్నారు. భారీ వర్షాలు, గాలులు వచ్చినప్పుడు ఎప్పుడు విద్యుత్ తీగలు తెగి కిందికి పడతాయో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయంగా జీవిస్తున్నట్లు ఆ కాలనీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించాలని పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు

అంగన్వాడీ కేంద్రాలు అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో అంగన్వాడీ సెంటర్లైన 2,4,6 లను మంగళవారం సర్పంచ్ తలారి అరుణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తలారి అరుణ, గర్భిణీలకు,పాలిచ్చే తల్లులకు, పిల్లలకు గుడ్డు, పాలు ఐఎఫ్ఎ పట్టికలతో పాటు, బాలామృతం వంటి పథకాల ద్వారా అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వం నుంచి గర్భిణీలకు,పాలిచ్చే తల్లులకు, పిల్లలకు సక్రమంగా ఇస్తున్నారా.... లేదా అని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి,సచివాలయ మహిళా పోలీస్ లు రమాదేవి, సుస్మిత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి సునీత యాత్రను అడ్డుకోలేదు

విశాలాంధ్ర-రాప్తాడు టీడీపీ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన రైతు కోసం తెలుగుదేశం పాదయాత్రను పోలీసులు అడ్డుకుంటున్నారని సోషల్ మీడియాలో వస్తున్న సమాచారంలో వాస్తవం లేదని అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో రాప్తాడు పోలీస్ స్టేషన్ లో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని గాండ్లపర్తి నుండి రాప్తాడు వరకు ఆమె చేపట్టిన పాదయాత్రకు 22వ తేదీ అనుమతి ఇచ్చామన్నారు. తామే అనుమతి ఇచ్చి తామే ఎలా అడ్డుకుంటామన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-శెట్టూరు: మండలపరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలు నుంచి ప్రభుత్వ పాఠశాలకు వంటగది, కాంపౌండ్ వాల్ కూడా

లేకపోవడం మొన్న జరిగిన సర్వసభ సమావేశంలో గ్రామ సర్పంచ్ భారతి జడ్పిటిసి మంజునాథ్ మా గ్రామ పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకొని పోవడంతో స్పందించి అధికారులు మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పాఠశాలకు సంబంధించిన స్థలాన్ని సర్వే చేయించి హద్దులు చూపించారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్ల పాఠశాలలో కనీస అవసరాలు లేకపోవడంతో జడ్పిటిసి గ్రామ సర్పంచ్ స్పందించి నాడు నేడు పనుల ద్వారా పాఠశాలలో వంటగది, కాంపౌండ్ వాల్ స్థలం పరిశీలించి విద్యార్థులు ఉపాధ్యాయులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు కవిత, వీఆర్ఓ విశ్వనాథ్, ఇంజనీర్ అసిస్టెంట్లు రాధా సుమిత్ర, గ్రామ సర్వేలు గ్రామ ప్రజలు వీరేష్, తిమ్మప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: వ్యవసాయ సీజన్లో వందలాది ఎకరాల్లో మిర్చి పంట వేరు కంది

మిర్చి పంటలకు వేరు కుళ్లు తామర పురుగుతో వందలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పంట నష్టం పై సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ సీనియర్ నాయకులు చన్నరాయుడు, మండల కార్యదర్శి రమేష్, రసూల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాకు లక్ష రూపాయల పైన పెట్టుబడి పెట్టి రైతుల నష్టపోతున్నారని, గత సీజన్లోనూ తామర పురుగు వల్ల లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ,ప్రభుత్వ ఎలాంటి ఆర్థిక సహాయం చేయలేదని అన్నారు. ఈ సీజన్లోనైనా ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

నీటి సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని రాకెట్ల గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి 10 లక్షల రూపాయల నిధులు కేటాయించాలని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ను, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మను రాకెట్ల గ్రామ సర్పంచ్ శివమ్మ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, వైసిపి పార్టీ నాయకులు మంగళవారం అనంతపురంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఉరవకొండ నుంచి కళ్యాణదుర్గానికి చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులలో పిఏ బిఆర్ డ్యాము నుంచి సరఫరా అవుతున్న తాగునీటి పైపులు 11వందల మీటర్లు మేర దెబ్బతిన్నాయని దీనివల్ల గ్రామానికి తాగునీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతోందని అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు కూడా శిథిలావస్థకు చేరుకున్నదని పైప్ లైన్ మరియు ట్యాంక్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఎంపీ మరియు చైర్మన్ కూడా సానుకూలంగా స్పందించారని సర్పంచ్ శివమ్మ, వైసిపి సీనియర్ నాయకులు అశోక్ కుమార్, నాగరాజు మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు.

'గడప గడపన' ఘన స్వాగతం

విశాలాంధ్ర-కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, పొట్టిచెరువు గ్రామాల్లో నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులతో కలిసి మంగళవారం "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా లెప్రసి కాలనిలో అనంతరం

బ్రాహ్మణపల్లి, పొట్టిచెరువులలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు.సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎంపీపీ నారాయణరెడ్డి వైస్ ఎంపీపీలు దేవా సుబ్బమ్మ.. బైరెడ్డి మంజునాథ్ రెడ్డి. తోపుదుర్తి రామాంజనేయులు.. రామదుర్గం క్రిష్టప్ప. ఎర్ర నాగప్ప.ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, నవంబర్ 2022

అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బెస్ట్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళన

విశాలాంధ్ర-గోరంట్ల: సత్య సాయి జిల్లాలోని గోరంట్ల మండలం కమల వాండ్లపల్లి వద్ద ఉన్న బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో చేరిన సమయంలో మాట్లాడిన ఫీజుల కంటే ఆలస్యమైన ఫీజులకు మళ్లీ జరిమానా విధిస్తున్నారని ఒక్కొక్కరి వద్ద 5000 వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆగ్రహించిన విద్యార్థిని విద్యార్థులు కళాశాల గేటు ఎదుట ఆందోళనకు దిగారు, అదేవిధంగా కొంతమంది విద్యార్థులను ఫీజులు చెల్లించలేదని బయటకు పంపివేసారని ఇదెక్కడి న్యాయమని మండిపడ్డారు, కళాశాలలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యంగా మారిందని వెంటనే అధికారులు స్పందించి బెస్ట్ కళాశాల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు, దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు బయటకు పంపితే ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని కళాశాలలోకి అనుమతించాలని ఏదైనా ఫీజుల విషయం ఉంటే తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలని పోలీసులు కళాశాల సిబ్బందికి సూచించారు, దీంతో సమస్య సద్దుమణిగింది, విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి, భరత్, యశ్వంత్, రాఘవ, మంజు మద్దతు పలికారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: విద్యార్థులు చదువులతోపాటు కళాత్మక నైపుణ్యం అలవర్చుకొని చదువులతోపాటు అన్ని రంగాలలోనూ రాణించాలని సత్యసాయి జిల్లా ఇన్చార్జి డీఈవో మీనాక్షి, విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ మునయ్యలు తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జిల్లా శిక్షణ కేంద్రమునందు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీఈఆర్టీ జిల్లా కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు ఉమ్మడి జిల్లాలలో 78 మంది విద్యార్థులు హాజరుకాగా ఆరు విభాగాలలో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులలో కళాత్మక నైపుణ్యం కొరకే ఇటువంటి పోటీలు ప్రభుత్వము నిర్వహిస్తుందని, విద్యార్థులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఈవో రంగస్వామి, జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ భాస్కర్, ఎంఈఓ గోపాల్ నాయక్ , జ్యూరీ మెంబర్లు నిర్మల, వెంకటరమణ , పాల్గొన్నారు..

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-రొళ్ల: స్కూల్ గేమ్స్ పేడరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ జిఎఫ్ క్రీడా పోటీలో భాగంగా మడకశిర నియోజకవర్గం స్థాయిలో ఖోఖో-ఖోఖో పోటీలో ఎంపికై జిల్లా స్థాయిలో ఖోఖో యూ-17 బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమిద్యాల గ్రామం నందు నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో క్రీడా పోటిల్లో రొళ్ల మండలం అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.నిఖిల్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, పి.డీ బి.డి మంజమ్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మారుమూల గ్రామం నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనందున నిఖిల్ ను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు బృందం హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర రొద్దం: మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాలలకు చికిత్స కోసం వచ్చే గర్భిణీలకు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశంపార్టీరాష్టకార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి సవితమ్మ గారి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు గర్భిణీల కోసం ప్రతివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం రవాణా సదుపాయం లేని వారు ఎప్పుడో ఉదయం తిని ఆసుపత్రికి వచ్చి ఉంటారు వారు ఉపవాసంతో ఉండ కూడదు అనే ఉద్దేశంతో అన్నదానం చేస్తున్నామని సీనియర్ నాయకులుమాధవ నాయుడు, తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, తిరుపాల్ నాయుడు క్రిష్టప్ప ,లింగప్ప, చెన్నకేశవులు ,వైద్యాధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని కోగిర ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి విధ్యార్థి విజయ్ ధర్మ వరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మింటన్ అండర్-14, మరియు అండర్ -17 విభాగాలలో 19న పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజయ్ జిల్లాస్థాయిలో జరిగిన బాల్ బ్యాట్ మిటన్ ఆటల పోటీలో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కోగిర ఉన్నత పాఠశాల వ్యా యామ ఉపాధ్యాయురాలు .శ్రీదేవి యొక్క అద్భుతమైన శిక్షణ వల్ల ఈ విధ్యార్థి రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, స్కూల్ విధ్యాకమిటీ సభ్యులు, గ్రామస్థులు శ్రీదేవి, విధ్యార్థి విజయ్‌ను అభినందించారు.

రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర-కదిరి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక అత్తార్ రెసిడెన్సి లో జరిగిన సత్య సాయి జిల్లా సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వీరికి భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు మధు నాయక్ ఆధ్వర్యంలో శాలవ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు శేఖర్ నాగభూషణ్ నాయక్ హుస్సేన్ భాష షామీర్ భాష పాల్గొన్నారు.

ఆయకట్టు భూములకు నీరు విడుదల

విశాలాంధ్ర- బుక్కపట్నం: జిల్లాలోని అతి పెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువు కింద ఆయకట్టు భూముల రైతు సాగు కోసం మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు నాయకులు రైతుల పంటల సాగు కోసం తూముల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులు స్వచ్ఛందంగా కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి వరి సాగుకు సిద్ధమైన తరుణంలో మంగళ వారం స్థానిక చెరువులోని తూము ద్వారా రైతుల కాలువలకు పంట పొలాలు సాగు కోసం గంగపూజ అనంతరం నీటిని విడుదల చేశారు. సర్పంచ్ నాగలక్ష్మి రాజు, ఇరిగేషన్ శాఖ డీఈ గంగాధర్, ఏ ఈ జమునా బాయి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నటరాజ్, అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర- చెన్నేకొత్తపల్లి: పల్లిమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఉరవకొండ మండలం ఆమిద్యాల పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి టోర్నమెంట్స్ కం సెలక్షన్స్ పోటీలను నిర్వహించారు ఈ క్రీడా పోటీలలో అండర్ 14 అండర్ 17 విద్యార్థిని విద్యార్థులకు కోకో పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో చెన్నేకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పలువురు విద్యార్థిని విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు పోటీలలో జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి అండర్ 14 అం డర్ 17 బాలికల విభాగంలో నిర్వహించిన కోకో పోటీల లో అత్యంత ప్రతిభను కనబరిచి బి లికిత మరియు అండర్ 14 విభాగంలో కోకో పోటీలు లో టీ భవ్య శ్రీ ం ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు.

రజకులను ఎస్సీ జాబితాలోకి చేర్చాల్సిందే

విశాలాంధ్ర -శింగనమల రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ తో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రజకులను తరలించిశింగనమల నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం రజక సంఘాల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సి లింగమయ్య ఆధ్వర్యంలో రామాలయం నుండి భారీగా ర్యాలీతో వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వాసవి కళ్యాణ మండపం లో బహిరంగ సభను నిర్వహించారు ఈ సభకు సి లింగమయ్య అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అవమానాలు గ్రామ బహిష్కరణలు మహిళలపై వేధింపులు అధికమయ్యాయిని వీటిని అరికట్టాలంటే రజకలను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. సలహాదారులు సి పెద్దన్న కన్వీనర్ దేవేంద్రప్ప కో కన్వీనర్ లుకమ్మన్న చంద్రశేఖర్ నాగేంద్ర శ్రీరాములు పరమేశు హనుమన్న కృష్ణమూర్తి హరికృష్ణ నాగప్ప మండల నాయకులు రంగయ్య చిదంబరప్ప పెద్ద నాగేష్ బాలు నారాయణప్ప జయరాం రుద్ర పుల్లన్న పాల్గొన్నారు

బాల్ బాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల పట్టణంలోని క్రీడా మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శైలజ తెలిపారు. అనంతరం వారు మంగళవారం మాట్లాడుతూ అండర్ 14 బాలుర విభాగంలో బి. మహేష్ బాబు, యు. చిరంజీవి కాగా, అండర్ 17 బాలుర విభాగంలో ఎం. పవన్ కుమార్ ఎన్నిక కావడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నిక కాబడిన ఈ క్రీడాకారుల విద్యార్థులందరూ కూడా అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. తదుపరి విద్యార్థులు అందరిని హెచ్ఎం తో పాటు ఫిజికల్ డైరెక్టర్లు నవీన్ కుమార్, నాగేంద్ర, ఉపాధ్యాయులు రఫీక్ అహ్మద్, హేమలత, శ్రీనివాసులు, శంకర్ నారాయణ, ప్రసాద్ బాబు, రామకృష్ణ, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇసుక, మద్యం మాఫియాల ద్వారా వేల కోట్లు దోపిడీ

రాష్ట్రంలో ముఖ్యమంత్రి, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఎవరికి వారు దోచుకుంటున్నారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విశాలాంధ్ర-కదిరి: ప్రజలసమస్యలు గాలికి వదిలేసి వైసీపీ ప్రభుత్వం నిలువుదోపిడీ కి పాల్పడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఘాటుగా విమర్శించారు.మంగళవారం సత్యసాయి జిల్లా కదిరిలో అత్తార్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి రెండు ప్రభుత్వాలు కూడా కలుపుకొని ప్రజలపై పదేపదే భారాలు మోపుతూ బాదుడే బాదుడు అనే పద్ధతుల్లో పాలన సాగిస్తున్నాయని, సిపిఐ దంచుడే.. దంచుడు అనే పద్ధతులలో ప్రభుత్వలపై పోరాటానికి సమాయాతం అవుతున్నట్లు పేర్కొన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై నాలుగు ఎకరాల భూమిని దర్జాగా రాష్ట్ర ముఖ్యమంత్రి మేనల్లునికి చౌకబారు ధరకు కట్టబెట్టడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో దోచుకున్న వారికి దోచుకున్నంత విధంగా పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ తీరుపై అగ్రహంవ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా మద్యం మాఫియా ముఖ్యమంత్రి కాను సన్నాళ్లు దోపిడీ చేస్తున్నారనిమండి పడ్డారు. ముఖ్యమంత్రి తన బ్రాండ్ల ద్వారా వేలకోట్ల రూపాయలు కొల్లగొడుతూ ప్రతిరోజు 10 వేల కోట్ల రూపాయలు ఆ ఇంటికి మద్యం ద్వారా చేరుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి , ఎమ్మెల్యేలు మంత్రులు ఎవరికి వారు దోచుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజల సమస్యలును గాలికి వదిలేసారని,ముఖ్యమంత్రిమాత్రం తాడేపల్లి అక్రమాసంపాదనలను పర్యవేశిస్తున్నారని విమర్శలు గుప్పించారు.ప్రస్తుతం రైతుల పరిస్థితి దీనంగా ఉందని పంటలన్నీ ఎత్తిపోయాయని అకాల వర్షాలు అధిక వర్షాల వలన వేరుశనగ కంది పంటలను వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట పెట్టడానికి కూడా రైతులు ముందుకు రాలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. దేశవ్యాప్తంగా రైతులు పోరాటాలు చేయడానికి సమాయత్తమవుతున్నారని ఇందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సిగ్గుపడాలన్నారు. ఢిల్లీ నగర సరిహద్దు సింగ్ బార్డర్ లో రైతు సంఘాల ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరాటాలకు సమయతమవుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతాంగ సమస్యలపై పోరాటాలు చేయడానికి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. గత ప్రభృత్వ వేల కోట్ల రూపాయల ఖర్చుపెట్టి టిట్కో ఇల్లు ప్రభుత్వం నిర్మాణం చేపడితే లబ్ధిదారులకు వాటిని అప్పగించడానికి ఇష్టం లేని జగన్ రెడ్డి ఒక సైంధవుడులా అడ్డుపడుతున్నారని, ప్రతిపక్షాల విమర్శల వల్ల తిట్కోయిన్లకు పెయింటింగ్ వేస్తున్నారే తప్ప లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వడం లేదని అన్నారు. డిసెంబర్ 5న జగనన్న కాలనీలలో ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని,మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో సంబంధిత అధికారులకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం సిపిఐ పార్టీ చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, అనంతపురం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,చేనేత రాష్ట్ర నాయకులు జింక చలపతి, పుట్టపర్తి సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బయన్న, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, బికేఎం కార్యదర్శి గంగాధర, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రాజేంద్ర, ఏఐవైఎఫ్ కార్యదర్శి కుల్లాయప్ప, బీకేఎం కార్యదర్శి గంగాధర, పెనుగొండ సిపిఐ కార్యదర్శి శ్రీరాములు, ధర్మవరం సిపిఐ కార్యదర్శి మధు, హిందూపురం సిపిఐ కార్యదర్శి దాదా పీరా, మడకశిర సిపి కార్యదర్శి భాగ్యమ్మ, ఏఐకేఎస్ నాయకులు వేమనారాయణ, కదిరి సిపిఐ కార్యదర్శి కదిరప్ప, రాప్తాడు సిపిఐ కార్యదర్శి మహాదేవ్, మహిళా సంఘం నాయకురాలు లలితా బాయ్, జిల్లా లోని అన్ని మండలాల సిపిఐ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ కట్టడానికి సీపీఐ నాయకులు సిద్ధంగా ఉండాలని సత్య సాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు.మంగళవారం కదిరిలో జరిగిన జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపన్న వర్గాలకు ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కమ్ముకాస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. తాలూకా పరిధిలోని ఎన్ పీ కుంటలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం 1156 మంది రైతులు సాగు భూములను ఎకరా లక్ష రూపాయలతో ఇచ్చారని,జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత గా ఉన్నా సమయంలో పాదయాత్ర సమయంలో సోలార్ కు రైతులకు నష్టపరిహారం లక్ష రూపాయలు సరి పోదని తాను అధికారంలోకి వస్తే లక్షకు మరో లక్ష ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ముఖ్యమంత్రి ఇచ్చిన మాటలు నీటి మూటలుగా మిగిలాయని విమర్శించారు. హంద్రీనీవా ద్వారా పిల్ల కాలువలు తవ్వి సాగు నీరు,సాగు నీరు అందిస్తానని ఇచ్చిన హామీలు గాల్లో కలిసిపోయాయని అన్నారు. ముఖ్యమంత్రి రైతులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అభివృద్ధి పక్కన పెట్టి అవినీతిపై ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర భాగాన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి కదిరప్ప,సహాయ కార్యదర్శి ఇమ్రాన్, పట్టణ కార్యదర్శి లియాకత్, సిపిఐ నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం కార్తీకమాసం మాస శివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవంను అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణామూర్తి, సాయిల వేద మంత్రాలు, మంగళ ,వాయిద్యాల నడుమ, అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా ఇదే దేవాలయంలో ప్రత్యేక కొలను ఏర్పాటు చేసి, అందులో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను తెప్పోత్సవములో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి అధ్యక్షులు పోలమడ రూపరాగిని, ఉపాధ్యక్షులు సత్రశాల నాగమణి, కోశాధికారి నల్లపేట మంజు, బండ్లపల్లి సుశీల, శోభ, వాసవి, ప్రశాంతి ,లక్ష్మి ,జ్యోతి పాల్గొన్నారు.

ఐడి కార్డుల పంపిణీ శుభపరిమాణం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నకిలీల అడ్డుకు ఐడి కార్డులు ప్రెస్ క్లబ్ వారు పంపిణీ చేయడం శుభ పరిమాణమని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆర్డిఓ తిప్పనాయక్, తహసిల్దార్ నీలకంఠారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, టూ టౌన్ సిఐ రాజా, ట్రాఫిక్ సిఐ వహీద్ భాషాల చేతులమీదుగా పాత్రికేయుల యొక్క స్టిక్కర్లను పంపిణీ చేశారు. మున్సిపల్ ఈ ఈ. సత్యనారాయణ, డిఈ. వన్నూరు స్వామి, రూరల్ ఎస్సై ప్రదీప్ కుమార్, బ్రేక్ ఇన్స్పెక్టర్ వరప్రసాదరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జానపాటి మోహన్ , కార్యదర్శి మురళి గౌడ్ తో పాటు భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రత్నగిరి కోట బురుజును మరమ్మతు చేయండి

విశాలాంధ్ర-రొళ్ళ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిన రత్నగిరి పురాతన కట్టడాలను పునర్ నిర్మించాలంటు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని రొళ్ళ భాజపా నాయకులు కోరారు. మంగళవారం పుట్టపర్తి పర్యటనకు వచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని వారు కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 2000 సంవత్సరాల చరిత్ర కలిగిన రత్నగిరి కోటలో అధిక వర్షాలకు నాలుగు చోట్ల గోడ మరియు కోట బురుజు కూలిపోయిందని, తద్వారా కోట యొక్క ప్రతిష్టతనం దెబ్బ తినడం జరిగిందని వారి విన్నవించారు. కోట కూలిపోయే అవకాశం ఉందని తమరు దయచేసి వెంటనే తక్షణ చర్యలు తీసుకొని బురుజును మరమ్మత్తు చేయించాలని రత్నగిరి కోటను యథాస్తతన్ని కాపాడాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముద్దరాజు, భాజపా మండల అధ్యక్షుడు పట్టాభిరామ్, పురుషోత్తం, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఏర్పాటుకు ధర్మవరం పట్టణంలో స్థలాన్ని కేటాయించాలని కోరుతూ, పట్టణ సూపర్ స్టార్ కృష్ణ అండ్ మహేష్ ఫ్యాన్స్ అధ్యక్షుడు, 25వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ తో పాటు అభిమానులు మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇంటిలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే కీర్తిశేషులు కృష్ణ విగ్రహానికి స్థల మును కేటాయించడం జరుగుతుందన్నారు. తదుపరి అసోసియేషన్ వారు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది అభిమానులు పాల్గొనడం జరిగింది.

డిజిటల్ అసిస్టెంట్ కీలక పాత్ర వహించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరుటలో డిజిటల్ అసిస్టెంట్ యొక్క పాత్ర కీలకమైనదని ఇన్చార్జ్ ఎంపీడీవో మమతా దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇంచార్జ్ ఎంపీడీవో మమతా దేవి ఆధ్వర్యంలో ధర్మవరం, బత్తలపల్లి ,తాడిమర్రి, కనగానపల్లి, ముదిగుబ్బ, చెన్నె కొత్తపల్లి ,రామగిరి మండలాల డిజిటల్ అసిస్టెంట్ కు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులను మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ అయిన అమర్నాథ్, భాను ప్రకాష్ లు వివరించారు. బత్తలపల్లి ఎంపీడీవో సాయి మనోహర్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఉమా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు

విశాలాంధ్ర-ఆగళి : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని బస్టాండ్ ఆవరణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ రేణుక కామరాజు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రేణుక కామరాజు స్థానిక సర్పంచి లక్ష్మమ్మ హనుమంత రాయప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తో కలిసి మరుగుదొడ్ల నిర్మాణం పై చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు వైకాపా నాయకులు డ్రైవర్ కృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-హిందూపురం : సత్య సాయి జిల్లాకు కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి పర్యటనలో భాగంగా, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ సత్య సాయి జిల్లా లోని లేపాక్షి దేవాలయం శాశ్వత యునెస్కోకు చేర్చే విధంగాను, హేమావతిలోని దొడ్డేశ్వరాలయం ఎంజారు సిద్దేశ్వర స్వామి వారి ప్రాచీనమైన దేవాలయంకు కేంద్రం నుండి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, హిందూపు రంలోని ఆంజనేయస్వామి ఆవరణలో పార్కుకు, విగ్రహానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కదిరి నియోజకవర్గంలో తెల్ల కొండ గ్రామం లో రామాలయం కొండను మైనింగ్ మాఫియా క్వారీలు పేరుతో గుడిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, వీటిపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించడం సమర్పించారు. హిందూపురం బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ కెవి చలపతి, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చరల్ సెంట్రల్ సీడ్స్ బోర్డ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి వీరితోపాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల కేంద్రము లోని జాతీయ రహదారి కూడలిలో రోడ్డు నిర్మాణ పనులులో భాగంగా డ్రనేజి కాలువ పనులునిర్మించారు.నిర్మించిన కొద్ది కాలంలోనే నాణ్యత లేని పెచ్చులు ఊడుతూ కడ్డీలు పైకి తెలుతూ వాహనదారులుకు. పదాచారులుకి ప్రమాదకరంగా మారింది.నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతంలోని ఎప్పుడు ఎవరు ప్రమాదంలో గురి అవుతారో ప్రజలు బయందోనలుకు గురి అవుతున్నారు.గడిచిన మూడు రోజుల్లో ఒక కారు.ఐచర్ వాహనం ఇందులో ఒరిగి స్థానికులు సహకారంతో ఎటువంటి ప్రాణ పాయం జరగకుండా ఊపిరి పీల్చుకున్నారు.

25న చలో పార్లమెంట్ మార్చ్

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ గోడపత్రికలను ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్ర ప్రసాద్ విడుదల చేశారు. ఈనెల 25, 26 న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లజోడు పవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర, ఏఐవైఎఫ్ నాయ కులు టిప్పు సుల్తాన్ , అరుణ్ ,వినయ్, హరీష్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు

అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్లోవిస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో అదనపు బిల్డింగ్ కు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ప్రైవేట్ కంపెనీల ద్వారా ఆరోగ్య కేంద్రాన్ని వసతులు మెరుగుపరచడానికి అదనపు భవనాల కోసం దాతలు ముందుకు రావడం సంతోషదగ్గ విషయమని ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి తెలిపారు. స్థానిక సర్పంచ్ నాగరత్నమ్మ, జెడ్పిటిసి గుట్టురు శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, గుట్టురు ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, ఆదినారాయణ, డాక్టర్స్ గిరిధర్ నాగరాజు నాయక హెల్త్ అసిస్టెంట్ మురళి కేశవ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి కాంట్రాస్ట్ ఇంజక్షన్లు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గుండె సమస్యలకు సంబంధించి యాజియోగ్రామ్ చేయుటకు ఉపయోగించే కాంట్రాస్ట్ ఇంజక్షన్లు బాక్సులను(లక్ష రూపాయలు విలువచేసే) ధర్మవరం యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు హాస్పిటల్ ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ మైరెడ్డి,సూపరింటెంట్ డాక్టర్ రఘునందన్ కు అందజేశారు. డిప్యూటీ సూపరింటెంట్ సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్ శౌరి, కార్డియాలజిస్ట్ సుభాష్ చంద్రబోస్, న్యూరాలజిస్ట్ రవి ప్రకాష్, యువర్ ఫౌండేషన్ కోశాధికారి రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, చాంద్బాషా, రమేష్ బాబు, జయరాం, బండి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.